జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

గురువారం | 10 | జూలై | 2025 | పేజీలు: 12



ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ

## సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి

**కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం గాంధీభవన్లో ఆయన జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈనెల 15 లోపు పార్టీ సంస్థాగత నిర్మాణంపై ఏర్పాట్లు పూర్తి చేయాలని అధిష్టానం ఆదేశాల మేరకు సమావేశాన్ని మంత్రులు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో టి పి సి సి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధారసింగ్, శ్రీనివాస్ గుప్తా, యాదయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



వనమహోత్సవం విజయవంతానికి

## ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 09(ప్రజా జ్యోతి):** వనమహోత్సవం కార్యక్రమం లోభాగంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంను విజయవంతం చేసేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము వికారాబాద్ జిల్లా నవాబ్ పెట్ మండలం చించల్ పెట్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ తోపాటు చేవెళ్ళ శాసన సభ్యులు కాలె యాదయ్య తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో, వాటిని సంరక్షించే విధంగా పకడ్బందీ చర్యలు చేపట్టడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. నాటిన మొక్కల స్థితిగతులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటాలని ..మిగతా 2లో

## ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి**

కార్మిక వర్గాన్ని బలిచ్చే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మండల కేంద్రంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

తండోపతండాలుగా సమ్మెలో పాల్గొన్న కార్మిక లోకం

గ్రామపంచాయతీ నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ

సమ్మెలో పిడికిలి బిగించి పెద్ద ఎత్తున నినాదాలు



**యాచారం, జులై 09 (ప్రజాజ్యోతి):** కార్మిక, కర్షక లోకం చెయ్యెత్తి పిడికిలి బిగించి, నడుం బిగించి కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టడానికి సిద్ధంగా ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి మధుసూదన్ రెడ్డి అన్నారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ..మిగతా 2లో

## 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి

**కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి**

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

కాడిగళ్ల భాస్కర్

చేవెళ్లలో విజయవంతమైన

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె



**చేవెళ్ల జూలై 09(ప్రజా జ్యోతి):** కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ అన్నారు. బుధవారం సిఐటియు చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అధ్యక్షతన దేశవ్యాప్త సమ్మె చేవెళ్ల డివిజన్లో విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ..మిగతా 2లో

## కార్మికులకు గుర్తింపు లేకపోవడం విచారకరం

**దేశవ్యాప్త సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతు తెలిపిన**

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జులై 09, (ప్రజా జ్యోతి):** మహేశ్వరం నియోజకవర్గంలోని బడర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెకు మద్దతుగా మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఆమెతో మెప్మా సిబ్బంది మాట్లాడు తూ గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మా వేతనాల్లో కొంత మెరుగుదల ఉండేది. కానీ ప్రస్తుత ప్రభుత్వం హయాంలో మాకు ఎలాంటి గుర్తింపు లేదని ..మిగతా 2లో

## 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని వెంటనే వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాల వంటివని లేబర్ కోర్స్ అమలయితే ఎనిమిది గంటల పని విధానం పోతుందని కార్మికులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతారని జీతాలు పెంచమని అడిగే హక్కు సమ్మె చేసే హక్కు కూడా కార్మికులకు ఉండదని కార్మికులు బానిసత్వంలోకి నెట్టబడుతారని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు అంబానీ అదానీల కోసమే లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని, వెంటనే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రత్నం, సిఐటియు శంకర్పల్లి మండల కన్వీనర్ మల్లేష్, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు ప్రభుదాస్ షాబాద్ మండల కన్వీనర్ నరసింహ, అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మి అంగన్వాడి జిల్లా కమిటీ సభ్యురాళ్లు ఉమా రాణి, స్వప్న, అంగన్వాడీ సెక్టార్ నాయకురాలు సరస్వతి, రాధ, పద్మరాణి, సౌభాగ్య, గిరిజ, చంద్రకళ, ఆశ వర్కర్స్ యూనియన్ పీహెచ్సి నాయకురాలు శాంత, నాగమణి భవాని, కోశాధికారి స్వప్న మున్సిపల్ మొయినాబాద్ యూనియన్ నాయకులు రత్నం సుధాకర్, లింగం చేవెళ్ల మున్సిపల్ యూనియన్ నాయకులు దస్తగిరి జనార్ధన్ కిష్టయ్య నాలుగు మండలాల అంగన్వాడీ టీచర్లు, ఆయమ్మలు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికులకు గుర్తింపు లేకపోవడం విచారకరం



**మొదటి పేజీ తరువాయి...**

మమ్మల్ని అన్ని రకాల పనులు చేయించుకుంటూ ఎటువంటి అదనపు వేతనం ఇవ్వకుండా గతంలో ఇచ్చిన వేతనాలు కూడా ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే గమనించి,"మీ న్యాయమైన డిమాండ్లకు నేను పూర్తిగా మద్దతుగా నిలుస్తాను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని తప్పకుండా ప్రశ్నిస్తాను మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన నిలబడి పోరాడతాను" అంటూ భరోసా కల్పించారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, మెప్మా ఉద్యోగులు, ఆర్పీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వనమహోత్సవం విజయవంతానికి ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నాటిన ప్రతి మొక్క బతికేలా పక్కాగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని, పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలులో లక్ష్యాల సాధన కోసం నిరంతర పర్యవేక్షణఉంటుందని అన్నారు. సమాజం లో ఉండే నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ కమిటి ల ద్వార ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడము జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాల ప్రగతిపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఈ సందర్భంగా పరిశీలించారు. పేదలకు సొంత ఇంటిని సమకూర్చాలని ప్రభుత్వం ఆశయంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో అలసత్వానికి తావులేకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలని అన్నారు. ఇల్లు మంజూరైన లబ్దిదారులు అందరూ తప్పనిసరిగా ఇళ్ళను నిర్మించుకునేలా చూడాలన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8, 9, 10 తరగతి







గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. మెనూ ప్రకారము భోజనం పెడుతున్నారా, బుక్స్ అందరికి చేరాయా స్కూల్ డ్రెస్ లు చేరాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేవెళ్ళ శాసన సబ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ వర్షా కాలం మొదలైనందున వన మహోత్సవం కార్యక్రమమ లో బాగంగా ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించాలని , తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పచ్చదనం కోసం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన "వనమహోత్సవం" కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు. సి యం రిలీఫ్ ఫండ్ చెక్కులను జిల్లా కలెక్టర్ తో కలిసి పంపిణి చేశారు. అనంతరము అక్నా పూర్, అత్తా పూర్ గ్రామాలలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దారు బుచ్చయ్య, ఎం పి డి ఓ అనురాధ, ఎ ఏం సి చైర్మెన్ రాంరెడ్డి, స్తానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి

**మొదటి పేజీ తరువాయి...**

నేపథ్యంలో మండల కేంద్రంలో సిఐటియు మండల కన్వీనర్ చందు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమ్మెకు కార్మిక కర్షక లోకం తండోపతండాలుగా కదిలింది. గ్రామపంచాయతీ నుండి బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున నినదిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు సంస్థలకు అప్ప చెప్పవద్దని అన్నారు. 8 గంటల పని విధానాన్ని యదావిధిగా అమలు చేయాలని, 282 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు రూ. 26 వేలు పెంచాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ



తరహాలోనే ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా యధావిధిగా అమలు అమలు చేస్తుందని విమర్శించారు.

కార్మికుల రక్తాన్ని పీల్చే విధంగా కొత్త చట్టాలని తెస్తుందని 4 లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, వ్యకాసం జిల్లా అధ్యక్షులు అంజయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బ్రహ్మయ్య, మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఆలంపల్లి జంగయ్య,కెవిపిఎస్ మండల కార్యదర్శి, మాజీ సర్పంచ్ పెద్దయ్య, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి విప్లవ్ కుమార్, జిఎంపిఎస్ నాయకులు బర్ల మల్లేష్, నాయకులు లాజర్, సత్యం కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, జూలై 09(ప్రజా జ్యోతి):** జిల్లాలో ఉండే ప్రతి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు త్రాగు నీరు, టాయిలెట్స్, లైట్స్, ఫ్యాన్ లు, పెయిన్టింగ్ తప్పనిసరిగా మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలు నుండి ఎం పి డి ఓ లు, కళాశాల ప్రిన్సిపాల్స్ కు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఉండే ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండే మేజర్, మైనర్ రిపేర్ పనులపై దృష్టి పెట్టాలని, పనులు ప్రారంభించి పూర్తి చేయాలనీ అన్నారు. ప్రతి కళాశాలలో విద్యార్థులకు అవసరమయ్యే త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ రిపేర్ పనులు, లైట్స్. ఫ్యాన్లు తప్పనిసరిగా పెట్టించాలన్నారు. ప్రతి కళాశాల వారీగా ఇచ్చిన అంచనా ప్రకారం నిధులు మంజూరు చేస్తామన్నారు. పనులపై దృష్టి సారించి ఆగస్టు నెల చివరి నాటికి పూర్తి చేయాలనీ ఆదేశించారు. మేజర్, మైనర్ రిపిర్ పనులకు ముందు తర్వాత ఫోటోలు తప్పనిసరిగా పంపించాలన్నారు.

ఈ సందర్భంగా అన్ని మండలాల వారిగా ఏం పి డి ఓ లు, ప్రిన్సిపాల్స్ తో కళాశాలలలో ఉండే సౌకర్యాలపై

వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి ఐ ఓ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్**

**అత్తాపూర్ డివిజన్‌లో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్**





**రాజేంద్రనగర్, జూలై 09 (ప్రజా జ్యోతి)** అత్తాపూర్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్లోని లక్ష్మీ నగర్ కాలనీ, నల్ల పోచమ్మ దేవాలయం, శివనగర్ కాలనీలో సిసి రోడ్డు పనులకు స్థానిక నాయకులతో కలిసి అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్ బుధవారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్తాపూర్ డివిజన్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ త్రాగునీటి పైప్ లైన్లు సీట్ లైట్లు లాంటి మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు తీసుకువచ్చి డివిజన్లో సిసి రోడ్లు అండ్ రౌండ్ డ్రైనేజీ తాగునీటి సమస్య లేకుండా చేయడం జరిగిందని దాదాపు 70% పైగా అభివృద్ధి పనులు డివిజన్లో పూర్తయ్యాయని ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అంచలంచలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుం దన్నారు అభివృద్ధి పనులకు సహకరించిన ప్రతి ఒక్క నాయకులకు, కాలనీవాసులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి, వనం నరసింహ, హరినాథ్, నాయకులు శశికాంత్ వర్మ, విమల్ వర్మ, సంతోష్, జిహెచ్ఎంసి అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీదేవి నల్లపోచమ్మ 15వ వార్షికోత్సవ వేడుకలు



**తిరుమలగిరి జూలై 9(ప్రజాజ్యోతి)** న్యూబోయినపల్లి బాపూజీనగర్ బస్తిలోని శ్రీదేవి నల్లపోచమ్మ ఆలయ15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో జరిగిన పూజా కార్యక్ర మంలో ఆలయ ఛైర్మెన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆషాడమాసంలో అమ్మవారిని భక్తిశ్రద్దలతో కొలిస్తే కోరిన కోర్కెలు నెరవేరుస్తుందని ఆయన తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సుమారు 256ఆలయాల్లో ఆషాడమాసం పురస్కరించుకొని పెద్ద ఎత్తున బోనాల జాతర జరుగుతుందని ఈ వేడుకల్లో లక్షలాదిగా భక్తులు పాల్గొంటారని అన్నారు. ఈ వేడుకలను సమర్ధ వంతంగా, ఆహ్లాద వాతావరణంలో నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా దేవాలయాలకు ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ నిర్వాహకులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జిన్నా నర్సి ంగ్ రావు, లక్ష్మణ్, బండి రాజు, నర్సింగ్, అరవింద్ బాబు, హరిబాబు, పవన్, విక్కి, భాగ్యమ్మ, సావిత్రమ్మ, సుశీ ల, అనూష పెద్దఎత్తున బస్తివాసులు పాల్గొన్నారు.

# మా ఊరు మా పంటలను చల్లంగా చూడు పోచమ్మ తల్లి.

**ఘనంగా పోచమ్మ బోనాలు.**

**శివసత్తుల పూలకాలు పోతురాజుల విన్యాసాలు.**



**ధారూర్ జులై 09(ప్రజా జ్యోతి)** మా ఊరు మా పంటలను మా పశు వులను గ్రామ ప్రజలను చల్లంగా చూడు పోచమ్మ తల్లి అని బోనాలను సమర్పించారు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో గ్రామ దేవత పోచమ్మకు బోనం మెతారు. బుధవారం గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనం తయారు చేసుకొని మహిళలు ప్రధాన వీధులలో డప్పు వాయి ద్యాల మధ్య శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతలా మధ్య బోనాలను ఊరేగించారు .గ్రామస్తులంతా పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జూలై 09(ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ ప్రతీక్ జైన్ బుధవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. రిజిస్టర్ల ను పరిశీలించి సంతకాలు చేశారు. తహసిల్దార్ కార్యాలయం లో పూర్తి అయిన మరమ్మత్తు పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, తహసిల్దార్ లక్ష్మినారాయణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు నేమత్ హాలి, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం.

**మోమిన్ పేట్. జూలై 9 ప్రజా జ్యోతి** మో మిన్ పేట్ మండల కేంద్రంలో గల గ్రామాలలో విద్యుత్ వైట్ల కింద చెట్లు నరికి వేస్తున్నందున నేడు విద్యుత్ సరఫరా ఉదయం 9 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు మొరంగ పల్లి , వెల్చల్ , దుర్గం చెరువు , ఎన్కేపల్లి ,కేసారం , ఇజ్రా చిట్టెం పల్లి , పల్లె గుట్ట తండా, సయ్యద్ అలీ పూర్ , బిక్క రెడ్డి గూడా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏ ఈ వెంకటేష్ తెలిపారు

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్‌లు అందజేత



పరిగి, జూలై 09 (ప్రజాజ్యోతి) :పరిగి మండలం సయ్యద్ మల్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ లను లబ్ధి దారులకు మాజీ సర్పంచ్ రహీం పటేల్ ఆద్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ అధ్యక్షులు పార్థ సారథీ పంతులు, ఆంజనేయులు, ఏయంసి వైస్ చైర్మన్ అయ్యూబ్, పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణా, చిన్న నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్దిదారులు తదితులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పి. రామదాసు గౌడ్ నియామకం



కుత్బుల్లాపూర్ జులై 9(ప్రజా జ్యోతి)శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాసు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. నాకు ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షులు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియాజేశారు

## అత్యంత అధునాతన ఏఐ రోబోటిక్ సర్జరీ సిస్టమ్

### కేర్ హాస్పిటల్స్ లో ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



హైదరాబాద్, జూలై 09 (ప్రజా జ్యోతి) : వైద్య రంగంలో మరో ముందడుగుగా, అత్యాధునిక ఏఐ ఆధారిత స్ట్రైకర్ మాకో రోబోటిక్ సర్జరీ సిస్టమ్ ను కేర్ హాస్పిటల్స్(హైటెక్ సిటీ) ప్రారంభించింది. ఇది తెలంగాణలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సలకు ఒక కొత్త దశను ప్రారంభించింది. ఈ సాంకేతికతను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, గ్రూప్ చీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ శలభ్ డాంగ్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు డాక్టర్ అశోక్ రాజు గొట్టెముక్కల, డాక్టర్ వాసుదేవ జువ్వాడి, డాక్టర్ జగన్ మోహన్ రెడ్డి, డాక్టర్ శరత్ బాబు, ఇతర సీనియర్ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో కార్మిక సంఘాల దేశ వ్యాపిత

# సార్వత్రిక సమ్మె విజయవంతం

### కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

### రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



రాజేంద్రనగర్, జూలై 09 (ప్రజా జ్యోతి) కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించుతాం అని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.రాజేంద్రనగర్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి టి ఆనంద్ ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవాప్త సమ్మె పిలుపులో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అరంఘర్ చౌరస్తాలో ర్యాలీ,దర్నా.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరించిన ఆర్థిక విధానాల కారణంగా, పేదరికం, అసమానతలు, ఆకలి, నిరుద్యోగం పెరిగాయన్నారు. మరొక వైపు, కార్పొరేట్ కుటుంబాల ఆస్తులు, సంపద ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయని, ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుంచి నాలుగు కార్మిక కోడ్లను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించారన్నారు. కార్మికులు పోరాడి, అనేక త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులన్నిటినీ రద్దు చేయడానికి నరేంద్రమోదీ ప్రభుత్వం కుయుక్తులు పన్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని, సుప్రీంకోర్టు తీర్పులనూ, ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ మార్గదర్శకాలన్నిటినీ భూస్థాపితం చేయడమే పనిగా మోడీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్మిక కోడ్ లు అమలులోకి వస్తే 8 గంటల పనిదినం, కనీస వేతనాలు, సామాజిక భద్రత, కార్మికులు సంఘం పెట్టుకునే హక్కు లేకుండా పోతుంద అని మండిపడ్డారు. సంఘాల రిజిస్ట్రేషన్లు–గుర్తింపు, సమిష్టి బేరసారాల హక్కు, సమ్మె హక్కు, ఆందోళనలు చేసే హక్కులు అన్నీ తీవ్రమైన ప్రమాదంలో పడిపోతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. కార్మిక వర్గ హక్కులపై జరుగుతున్న దాడిని ప్రజలంతా ప్రజాస్వామ్యం పై దాడిగా భావించాలన్నారు. బీఎన్ఎస్ (భారతీయ న్యాయ సంహిత) చట్టాలను పౌర హక్కులపై దాడికి ప్రయోగిస్తున్నారని. బీఎన్ఎస్ చట్టంలోని సెక్షన్ 111 ప్రకారం, కార్మికులు సంఘటితంగా తమ హక్కులను డిమాండ్ చేస్తే, దాన్ని సంఘటిత నేరంగా పరిగణించి, తీవ్రమైన జైలుశిక్షలు, పెనాల్టీలు విధిస్తున్నారని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ ఈ చర్యలన్నీ కార్పొరేట్లు అంబానీ, ఆదానీ ల ప్రయోజనాల కోసమే,చట్టాల సంస్కరణలు తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు. నాలుగు కార్మిక కోడ్ల రద్దుతో పాటు, అన్ని ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు రూ.26,000 కనీస వేతనం,

8 గంటల పనిదినం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆశా, అంగన్వాడి తదితర స్కీం వర్కర్స్ రెగ్యులరైజేషన్, ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహణ, మరికొన్ని డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్టియు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చెన్నయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు సాయిలు,రాజు, శ్రీకాంత్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్, శ్రీకాంత్, ఎల్లప్ప, వెంకటేష్, శేఖర్, విక్రం, అరుణ్, పెంటయ్య, నరసింహులు, నిరంజన్, మల్లారెడ్డి, కార్తీక్, శోభ, సునీత, లక్ష్మి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్

### ఆనంద్ నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్





రాజేంద్రనగర్, జూలై 09 (ప్రజా జ్యోతి) అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ ఆనంద్ నగర్ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను బుధవారం మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో కోట్లాది రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నామన్నారు. డివిజన్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు పూర్తి చేసి త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామన్నారు. ఇంకా కాలనీలో మిగిలిన పనులను అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు.

## డి ఏ లు విడుదల చేసి, పి ఆర్ సీ ని వెంటనే ప్రకటించాలి

### టి ఎస్ యు పి ఎఫ్



కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :ఉద్యోగ,ఉపాధ్యాయులకు రావాల్సిన 5 డి ఎ లు, పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని టీఎస్ యు టి ఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం కుకట్ పల్లి మండలంలో టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుకట్ పల్లి, దయర్ గూడ, వివేకా నగర్, కెపిహెచ్బి, తదితర పాఠశాలలో పర్యటించి ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు చేయించారు.ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం పాఠశాల పరిరక్షణ కోసం ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్ట్ లు భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల సర్దుబాటును నిబంధనల పద్ధతిలో నిర్వహించాలని కోరారు. ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వం కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు విట్టల్ గౌడ్, గౌరవ అధ్యక్షులు మస్తాన్, టి ఎస్ యు టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో చిన్నారి కిడ్నాప్ చేదించిన పోలీసులు

**వికారాబాద్‌లో చిన్నారిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఆర్జీఐఏ పోలీసులు**

**ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే కేసును చేదించిన పోలీసులు**

**చిన్నారిని కిడ్నాప్ చేసిన నిందితురాలు రజిని అరెస్ట్, రిమాండ్ తరలింపు**







**రాజేంద్రనగర్, జూలై 09 (ప్రజా జ్యోతి)** శంషాబాద్లో చిన్నారి కిడ్నాప్ కేసు తీవ్రతలు సృష్టించింది అయితే ఫిర్యాదు చేసిన 24 గంటల్లోనే కేసును చేదించి కిడ్నాపర్చార నుండి చిన్నారిని కాపాడి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఘటన శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్నగర్ జిల్లా మిడ్జిల్ మండలం కంచన్ పల్లి గ్రామానికి చెందిన యాతమోని లక్ష్మమ్మ తన ఆరు సంవత్సరాల బాలిక కీర్తన ను శంషాబాద్ కల్లు కాంపౌండ్ లో ఓ మహిళ కిడ్నాప్ చేసిందని మంగళవారం ఫిర్యాదు చేయడంతో కిడ్నాప్ కేసు నమోదు చేసి సిసి కెమెరాలు రికార్డు అయిన దృశ్యాల ఆధారంగా మహిళను ట్రస్ చేసి 24 గంటల్లోనే మహిళ ఉన్న ప్రాంతాన్ని గుర్తించడం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లా ఎంన్నెపల్లి గ్రామంలోని వ్యవసాయ పొలంలో ఉన్నట్లు గుర్తించి ఆ మహిళను అరెస్టు చేసి మహిళ వద్ద ఉన్న ఆరు సంవత్సరాల బాలిక కీర్తనను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని నిందితురాలని విచారించగా రంగపురం రజిని వికారాబాద్ జిల్లా నుండి గత కొన్ని సంవత్సరాల క్రితం బతుకుదెరువు కొరకు వచ్చి శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడలో ఉంటూ లేబర్ పని చేసుకుంటూ జీవిస్తుంది అయితే ఆ మహిళకు పిల్లలు కాకపోవడంతో కల్లుకు బానిసై కలు కాంపౌండ్ లో కల్లు త్రాగడానికి వెళ్లి అక్కడ తల్లితో కల్లు తాగుతున్న బాలికను గుర్తించి మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి తీసుకెళ్లినట్టు గుర్తించడం జరిగిందన్నారు. నిందితురాలి కిడ్నాప్ అయిన బాలిక కీర్తనను స్వాధీనం చేసుకొని బాలిక మేన మామ తిరుపతయ్యకు అప్పగించడం జరిగింద న్నారు. నిందితురాలపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు.

## జులై 28న కుమార్ సాను లైవ్ కన్సర్ట్



**సోమాజిగూడ,జులై9(ప్రజాజ్యోతి) :** ప్రముఖ గాయకుడు కుమార్ సాను లైవ్ కన్సర్ట్ నగరంలో జూలై 26న క్లాసిక్ కన్వెన్షన్3, శంషాబాద్ లో జరుగనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమాజిగుడా లోని కంట్రీ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించిన టికెట్ల ను బుక్ మై షో ద్వారా అందుబాటులో ఉంటాయన్నారు. జులై26న దేశ లెజెండరీ ప్లే బ్యాక్ సింగర్ కుమార్ సాను తన మధురమైన స్వరంతో, హిట్ పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధుల చేయనున్నారని అన్నారు. ఆధునిక సౌండ్, లైటింగ్ మరియు స్టేజ్ డిజైన్ ప్రత్యేక ఎంఐపి అనుభవాలు మరియు ఎర్లీ బర్డ్ ఆఫర్లు అద్భుతమైన ప్రదర్శన, అభిమానుల మనసును మైమరిపోస్తుందన్నారు. జయరామ్ రెడ్డి, ( కార్డెక్స్ గ్రూప్ ఎండీ ) మాట్లాడుతూ హైదరాబాద్ వినోద రంగంలో కొత్త ప్రమాణాన్ని సృష్టించే ఈ కార్యక్రమాన్ని తీసుకొస్తున్నామన్నారు. కుమార్ సానూ యొక్క అద్భుత ప్రతిభ మరియు మా ప్రొడక్షన్ విలువలతో ఈ కన్సర్ట్ అభిమానులకు ఒక గొప్ప అనుభవంగా నిలుస్తుందన్నారు.

## జాతీయ రైఫిల్ పిస్టల్ షూటింగ్ పోటీలకు ఎంపికైన వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్.



**కుత్బుల్లాపూర్ జులై 9(ప్రజా జ్యోతి)** వెన్నెల ఫౌండేషన్ చైర్మన్ కిషోర్ జనవరి నెలలో గచ్చిబౌలి లోని తెలంగాణ షూటింగ్ రేంజ్ లో చేరి స్టేట్ హెడ్ కోచ్ వారణాసి సందీప్ కుమార్ దగ్గర రైఫిల్ పిస్టల్ షూటింగ్ నేర్చుకోవడ జరిగింది. జూన్ 21 నుి జూన్ 30 వరకు గచ్చిబౌలి షూటింగ్ రేంజ్ లో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర రైఫిల్ పిస్టల్ పోటీలలో సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో 10 50 మీటర్ల (.22 బుల్లెట్) 50 మీటర్ల ప్రోన్ (.22 బుల్లెట్) ఈవెంట్‌లో పాల్గొని రాష్ట్ర అర్హత స్కోరు లను సాదించి సౌత్ జోన్, ఓపెన్ నేషనల్ మరియు ప్రీ-నేషనల్ కాంపిటీషన్స్ కి అర్హత సాధించాడు .135 ఓపెన్ ఇండియా కాంపిటీషన్ రైఫిల్ పిస్టల్ ఈవెంట్‌లు త్రిశూల్ షూటింగ్ రేంజ్,డెహ్రాడూన్, ఉత్తరాఖండ్ లో ఈ నెల జులై 1 వ తారీకు నుండి 10 వరకు జరిగిన పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున జూలై 8 న సీనియర్ పురుషుల వ్యక్తిగత విభాగంలో లో కిషోర్ 50 మీటర్ల పిస్టల్ (.22 బుల్లెట్) ఈవెంట్ పోటీలో పాల్గొని 40 నిమిషాల్లో 30 బుల్లెట్లు కాల్చగా ఒక బుల్లెట్‌కి 10 మార్కుల చొప్పున 300 గాను జాతీయ ఎన్నికల స్కోర్ 248 ని సాది%శీ%చి డిసెంబర్ నెలలో ఢిల్లీలో జరగబోయే నేషనల్ కాంపిటేషన్ కి తెలంగాణ తరుపున సెలెక్ట్ అవడం జరిగింది. భారతదేశం నలుమూలల నుండి 50 మీటర్ల పిస్టల్ షూటింగ్‌లో మొత్తం 300 మంది పాల్గొనగా వారిలో 20 మంది మాత్రమే జాతీయ స్థాయికి అర్హత సాధించారు. తెలంగాణ రాష్ట్రం నుండి ముగురు ఎంపికయ్యారు, వారిలో కిషోర్ కూడా ఒకరు.

## మైలార్దేవుపల్లిలో భర్తను హత్య చేసిన భార్య

**తాగొచ్చి వేధిస్తున్నాడని రాయితో తలపై కొట్టి భర్తను హత్య చేసిన భార్య**

**మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెపల్లిలో ఘటన**



**రాజేంద్రనగర్, జూలై 09 (ప్రజా జ్యోతి)** తాగి వచ్చి నిత్యం వేధిస్తున్నాడని కట్టుకున్న భర్తనే, భార్య బండరాయితో తలపై కొట్టి హత్య చేసిన ఘటన మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెపల్లిలో చోటుచేసుకుంది. మైలార్దేవుపల్లి సిఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టేపల్లిలో బుధవారం హత్య జరిగిందని సమాచారం రావడంతో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించగా మృతుడు షేక్ మహమ్మద్ గా గుర్తించడం జరిగిందన్నారు. వట్టేపల్లిలో నివాసముండే షేక్ మొహమ్మద్, షేక్ ఫరీదా దంపతులు వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. షేక్ మహమ్మద్ ఏ పని చేయకుండా మద్యానికి బానిసై రోజు మద్యం తాగి వచ్చి, డబ్బులు కావాలని వేధిస్తుండడంతో బుధవారం కూడా ఇంటి వద్ద ఇద్దరి మధ్య గొడవ కావడంతో భర్త తలపై బండరాయితో బలంగా కొట్టడంతో తీవ్రగాయాలతో షేక్ మహమ్మద్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి**

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**

**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆద్వర్యంలో శంషాబాద్ లో జాతీయ రహదారిపై దర్నా**







**రాజేంద్రనగర్, జూలై 09 (ప్రజా జ్యోతి)** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ కేంద్రంలో వివిధ రంగాల కార్మికులతో పెద్ద ఎత్తున పట్టణంలో ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ కూడలిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిసిన కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి నాలుగు కార్మిక కోడ్ లను తెచ్చి కార్మిక వర్గ హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలు నశించాలని అన్నారు. కార్మిక వర్గ ప్రయోజనాలకు నష్టం కలిగించే చర్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రోజురోజుకు కార్మిక వేతనాలు పడిపోతున్నాయని నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం ఆకాశానికి ఎక్కి పేద ప్రజలను కార్మికులను ఎక్కిరిస్తున్నాయని ఆయన తెలిపారు. కార్మికుల జీతభత్యాలు పెంచకుండా వారి మౌలిక వసతులను మెరుగుపరచకుండా ఈ దేశ అభివృద్ధి సాధ్యం కాదని దేశంలో కొనుగోలు శక్తి రోజు రోజుకు తగ్గిపోతున్నదని దేశంలో దారిద్రం నిరుద్యోగం పెరిగి దేశ అభివృద్ధి కుంటుపడుతున్నదని ఆయన అన్నారు. దేశ సంపదలో కీలకమైన శ్రమ పాత్ర పోషించే కార్మికులకు సంపదపై హక్కు లేకుండా పోయిందని పనిచేయని పెట్టుబడిదారులకు సంపాదపై హక్కు ఉండడంవల్ల సంపద కేంద్రీకృతమై పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆయన వాపోయారు. రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దోపిడి పీడనకు వ్యతిరేకంగా కార్మిక హక్కులకై ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్నెపు ప్రభు ముదిరాజ్, రాజానగర్, సిపిఐ మండల కార్యదర్శి నరసింహారెడ్డి, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్, సత్యనారాయణ, కాజా పాండు, భవన నిర్మాణ కార్మికులు మున్సిపల్ ఆశ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి

**ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం**

**బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు**



**బాలానగర్, జులై 09 (ప్రజా జ్యోతి) :** నేరాలు చేసిన వెంటనే సీసీ కెమెరాల ద్వారా నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు అన్నారు. బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రంగారెడ్డి నగర్ హనుమాన్ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీకెమెరాలను బుధవారం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు తోకలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకుంటున్నారని అన్నారు.

సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన పలువురిని ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసుకోవచ్చన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బాలానగర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు, స్థానికులకు, భక్తులకు, నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, సరళ, వినోద్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన ట్రాఫిక్ సీఐ



**చేవెళ్ల జూలై 09(ప్రజా జ్యోతి):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై ఏర్పడిన గుంతలను సామాజిక బాధ్యతగా చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం సిబ్బంది పూడ్చారు. చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి లో ఫతేపూర్ బ్రిడ్జి నుంచి కంది వైపు వెళ్లే రోడ్డుపై ఫతేపూర్ బ్రిడ్జి నుంచి శంకరపల్లి చౌరస్తా వరకు గల రోడ్డుపై వర్షానికి భారీగా గుంతలు పడి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎస్ వెంకటేశం సిబ్బందితో కలిసి రోడ్డుపై గుంతలను సిమెంట్ కాంక్రీట్ తో పూడ్చి వేయించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... వర్షాలతో రోడ్లు దెబ్బతిన్నాయని వాహనదారులు జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగుపై బ్రిడ్జి నిర్మాణం ఎప్పుడో

**నాగసముందర్ గ్రామ ప్రజల చిరకాల కోరిక తీరేది ఎన్నడో....?**

**కలగానే మిగిలిపోనుందా...? అలుగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని మరచిన ప్రజాప్రతినిధులు.**







**ధారూర్ జూలై 09 (ప్రజా జ్యోతి)** దేశానికి స్వాతంత్రం వచ్చి నేటికీ 77 సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధిలో వెనుక పడిన గ్రామాలు ఉన్నాయంటే దేశంలో రాష్ట్రంలో అభివృద్ధి ఎలా జరుగుతుందో అర్థమవుతుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి కేంద్ర ఉక్కుగనుల శాఖామంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, అప్పటి ఉమ్మడి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల శాఖ మంత్రి శీలం సిద్ధారెడ్డి గారితో కలిసి 08-సెప్టెంబర్ 1967 శనివారం కోట్ పల్లి వాగు ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఒక్క టిఎంసి సామర్థ్యం గల ప్రాజెక్ట్ సుమారు 9 వేల 27ఎకరాలకు సాగునీరు అందించాలి. కానీ ప్రస్తుతం 5 వేల ఎకరాలకు కూడా సాగుకు నీరు అందించే పరిస్థితి లేదు. చెరువు పూర్తిస్థాయిలో పుటికతో నిండిపోవడంతో ప్రాజెక్ట్ కు వచ్చే వరద నీల్లు అలుగు ద్వారా కాగ్న నదిలోకి పోతున్నాయి. వర్షాకాలం వచ్చి నన్నప్పుడల్లా ధారూర్ మండల కేంద్రానికి ప్రజలు వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వెళ్లాలంటే ప్రజలు నాన్న ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో నిండితే అలుగు ఉదృత్వంగా ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. గతంలో పెద్దేముల్ మండల కేంద్రానికి చెందినా ఉపేందర్ అనే యువకుడు అలుగు ప్రహహంలో కొట్టుకొని పోయి మరణించాడు. అలుగు ఉధృత్వంగా ప్రవహిస్తుండడంతో ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకునే వారే లేరని ప్రజలు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి కొన్ని నిధులు మంజూరు చేసినట్లు తెలుస్తుంది. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 12 కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని కాంట్రాక్టుర్లు అంటున్నారు .బ్రిడ్జి నిర్మాణానికి సరిపడా నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్లు బ్రిడ్జి నిర్మాణం చేసేందుకు ఎవరు ముందుకు రాలేకపోయారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్న కోట్ పల్లి వాగు అలుగు పై బ్రిడ్జి నిర్మాణం కు ముందుకు రావడం లేదు. గతంలో కోట్ పల్లి అలుగు ప్రవహిస్తున్న సమయంలో కోట్ పల్లి మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందినా ఎడ్లు ఓ రైతు నీటి ప్రవాహానికి వరదలో కొట్టుకుపోగా నాగసముందర్ గ్రామానికి చెందినా యువకులు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అ రైతు ప్రాణాలను కాపాడారు. అలాగే గతంలో కురిసిన భారీ వర్షాలకు అలుగు ప్రాంతంలో ఉన్న రోడ్ పూర్తిగా వరద ప్రవాహానికి కొట్టుకుపోగా ధారూర్ నాగసముందర్ గ్రామాలకు సుమారు రొండు నెలల పాటు రాకపోకలు నిలిచి పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఆనాటి ప్రజా ప్రతినిధులు తాత్కాలికంగా పైపులు వేసి మట్టితో రోడ్డు వేసి వదిలిపెట్టడంతో మళ్లీ కురిసిన భారీ వర్షాలకు పైపులతో సహా వరద ఉధృత్వికి కొట్టుకు పోగా రాత్రి సమయము కావడంతో తాండూర్ వెళ్లవలసిన బస్సు వస్తున్న సమయంలో రోడ్డు పూర్తిగా కొట్టుకుపోవడంతో అది గమనించని బస్సు డ్రైవర్ అతివేగంగా వస్తున్న సమయంలో నాగ సముందర్ గ్రామానికి చెందినా యువకులు గ్రామం వైపు రావద్దు అని అరచిన బస్సు డ్రైవర్ కువినిపించకపోవడంతో బస్సు కు రాళ్లతో కొట్టడంతో గమనించిన ఆర్టీసీ డ్రైవర్ బస్సును నిలిపివేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదాలు జరుగుతున్న ప్రాణాలు పోతున్న పట్టించుకునే వారే లేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ప్రభుత్వ హయంలో మండలంలో భాచారం మలుపులో బ్రిడ్జి నిర్మాణం ధారూర్ సమీపంలోని బొందల కాడి వాడుక వద్ద బ్రిడ్జి రుద్రారం వద్ద బొందలకడి వడుకపై. మేకల కాడివాడుకపై. నాగసముందర్ గ్రామా సమీపంలో పెద్ద వాగు, ఉటు వాడుకపై బ్రిడ్జిలు నిర్మించారు. అలాగే దోర్నాల్ స్టేషన్ ధారూర్ సమీపంలో కగ్నా నది పై వంతెనను మజురు చేశారు. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అని కోట్ పల్లి అలుగు పై బ్రిడ్జి నిర్మాణం మరచిపోయారు. అంతలో ఎన్నికలు రావడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 18 నెలలు కావస్తున్న కోట్ పల్లి ప్రాజెక్ట్ అభివృద్ధిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రాజెక్టు కుడి కాలువ, ఎడమ కాలువ, బాగు చేస్తామని నలుగు ఐదు సార్లు సర్వేలు చేసి ప్రాజెక్ట్ నుండి పంటలకు పూర్తిస్థాయిలో పంటలకు నీళ్లు అందిస్తామని ఇప్పటి వరకు పనులు ప్రారంబం కాలేదు. ప్రజా పాలనా పేరుతో ముందుకు కొనసాగుతున్న ప్రభుత్వ హయంలో ఐన కోట్ పల్లి ప్రాజెక్ట్ అలుగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందా...?లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ ప్రభుత్వ హాయంలో నైనా నాగసముందర్ గ్రామ ప్రజల చిరకాల కోరిక తీరుతుందా...? లేక. కలగానే మిగిలిపోతుందా...? వేచి చూడవలసిందేనని యువకులు అంటున్నారు. గతంలో చాలాసార్లు గ్రామానికి చెందినా యువకులు ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకుపోయారు. ప్రస్తుత ప్రజా ప్రతినిదుల దృష్టిలో అలుగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని నోటీస్ లో ఉందా...?లేదో....?అనే అనుమానాలు ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.

# డీఎంఎఫ్ట్ నిధులు మంజూరు

**డీఎంఎఫ్ట్ నిధులు మంజూరు చేసిన షాద్నగర్ శాసనసభ్యులు వీర్ల పల్లి శంకర్**

**కేశంపేట జూలై 9 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల కేంద్రంలోని వికలాంగుల పునరావాస కేంద్ర భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు అలాగే నిర్దావెల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి 13 లక్షల 30 వేల నిధులు మంజూరైనట్లు కేశంపేట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేష్ తెలిపారు ఈ నిధులు మంజూరు చేసిన షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు




# బాలల హక్కుల సంరక్షణ ప్రధాన బాధ్యతగా పనిచేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, జూలై 09( ప్రజా జ్యోతి)** పిల్లల హక్కులను కాపాడటం, బాలల హక్కుల సంరక్షణ ప్రధాన బాధ్యత" అని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. జిల్లా లో తహసిల్దార్లు సబ్ సెంటర్లు, సబ్ స్టేషన్ లకు సరిపడా భూములను గుర్తించాలని అన్నారు. ప్రతి బుధవారము, శుక్రవారము మండలానికి సంబంధించిన స్పెషల్ అధికారులు ( ఎమ్మార్వో ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ )లు పాఠశాలల ను సందర్శించి మధ్యాహ్న బోజనాన్ని పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయాలని ఆదేశించారు. మండలాలలో చెంచు కుటుంబాలు ఉన్నట్లయితే స్తానిక ప్రజా ప్రతినిదులతో మాట్లాడి ప్రతి ఇంటికి 80 చదరపు గజాలు భూమిని కేటాయించుటకు ప్రతిపాదనలు పంపించా లన్నారు. రెవెన్యు సదస్సులలో వచ్చిన దరఖాస్తుల ను ఎట్టి పరిస్థితుల్లో రిజెక్ట్ చేయరాదని, ఇ కే వై సి చేస్తే , ఏం ఆర్ ఓ లాగిన్ లో వెళ్తుందని అన్నారు. ఎన్ని వచ్చాయి, ఇప్పటివరకు ఎన్ని పూర్తి చేశారు, మండలం వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుధవారము కలెక్టరేట్ కార్యాల య కాన్ఫరెన్స్ హాలు నుండి అన్ని మండలాల ఎం పి డి ఓ లు, తహసిల్దార్లకు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. బాల కార్మిక నిర్మూలనకు కట్టుది ట్టమైన చర్యలు తీసుకోవాలని, బాల బాలికలను పనుల్లో పెట్టుకోవడం చట్ట రిత్యా నేరమనే విషయాన్ని యాజమానులకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు, బాలలు దేశ భవిష్యత్తు, వారి బాల్యాన్ని కాపాడటమే సమాజం యొక్క ప్రధాన బాధ్యత అని అన్నారు. భారతదేశం బాల కార్మికుల సంరక్షణకు మరియు వారి హక్కుల పరిరక్షణకు స్పష్టమైన చట్టాలను అమలు చేస్తోందన్నారు.14 సంవత్సరాల లోపల ఉన్న పిల్లలను ఎలాంటి వృత్తులలో నియమించడం నేరంగా పరిగణించబడుతుందని, 14 సంవత్సరాలలోపు పిల్లలను ఏ విధమైన వాణిజ్య రంగాల్లోనైనా పనిచేయించడం నిషిద్ధమన్నారు. అంతేకాకుండా, 14%-%18 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలను కూడా ప్రమాదకరమైన వృత్తుల లో పెట్టడం నేరం. ఈ చట్టం ఉల్లంఘనకు సంబం ధించి జైలుశిక్ష, జరిమానాలు వంటి కఠినమైన శిక్షలను విధించే నిబంధనలు ఉంటాయన్నారు. బాల కార్మిక నియంత్రణ నిషేద చట్టం 1986 మరియు సవరణ 20 16 చట్టం ను కటినంగా అమలు చేయాలనీ అధికారులకు సూచించారు. బాలల హక్కులను పరిరక్షించేందుకు, సమగ్ర అవగాహన కార్యక్రమాలు, స్కూళ్లలో ప్రచారాలు, గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహిం చాలని అధికారులకు సూచించారు.



జిల్లా కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ యాదయ్య బాల కార్మిక చట్టం, గ్రామా స్తా యి లో ఇన్స్పెక్టర్ ల యొక్క విదుల గురించి పి పి టి ద్వార వివరిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, డి డబ్ల్యు ఓ కృష్ణ వేణి , డి ఇ ఓ రేణుకా దేవి, డి పి ఓ జయసుధ, డి సి పి ఓ శ్రీకాంత్ తదితరలు ఉన్నారు.

# కంటోన్మెంట్ అభివృద్ధిపై కాంగ్రెస్,బిజెపి రాజకీయాలు మానుకోవాలి

## బోర్డు మాజీ ఉపాధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి.



**తిరుమలగిరి జులై 9 (ప్రజా జ్యోతి)** సికింద్రాబాద్ ఎలివేటెడ్ కారిడార్ ల నిర్మాణాలలో తామంటే తాము నిధులు తీసుకొచ్చామని గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్,బిజెపి లు మానుకోవాలని బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి అన్నారు.బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాల ప్రతిపాదనల ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు.అయితే ఈ ప్రాంత ప్రజల అవసరలా నిమిత్తం ఎలివేటెడ్ కారిడార్ ల నిర్మాణానికి బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ శక్తివంచన లేకుండా పని చేశారని,ఈ విషయాన్ని బిజెపి,కాంగ్రెస్ లు రాజకీయంగా వాడుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు.ఎలివేటెడ్ కారిడార్ ల నిర్మాణాల కోసం తామంటే తాము నిధులు తీసుకొచ్చామంటు బిజెపి,కాంగ్రెస్ సంబరాలు జరుపుకుంటుండడం ఆశ్చర్యంగా ఉందన్నారు.బిజెపి నాయకులకు చిత్తశు ద్ధి ఉంటే కేంద్రం నుండి రావాల్సిన వందల కోట్ల సర్వీస్ చార్జీలు తీసుకువచ్చి కంటోన్మెంట్ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.కాగా కంటోన్మెంట్ అభివృద్ధి కోసం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని సవాల్ చేస్తు తాము కోర్టును ఆశ్రయించే పరిస్థితి తీసుకొచ్చిన ఘనత ఎవరిదో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల విషయమై త్వరలోనే కోర్టు తుదితీర్పు రానుందని ఆయన తెలిపారు.కంటోన్మెంట్ కు రావలసిన కోట్ల రూపాయల సర్వీస్ ఛార్జీలను తీసుకొస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుగా బండి సంజయ్ హయంలోనే పాదయాత్రలో ప్రగల్భాలు పలికారని,కాని నేటివరకు బిజెపి కంటోన్మెంట్ అభివృద్ధికై చేసిందేమీ లేదని విస్మయం వ్యక్తం చేశారు.వేల కోట్లతో నిర్మించబోయే ఎలివేటెడ్ కారిడార్ ల నిర్మాణాల అభివృద్ధిని కాంగ్రెస్ బిజెపిలు తమ కోటాలోనే వేసుకోవాల నుకోవడం ధారుణం అన్నారు

.గత 5సంవత్సరాలుగా కంటోన్మెంట్ పాలకమండలి ఎన్నికలు నిర్వహిం చకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు ఒడడం ఎంతవరకు సమంజసమని అన్నారు.కంటో న్మెంట్ లోని 8వార్డులలో అనేక మంది పేద ప్రజలు నివసిస్తుంటారని వారికీ మౌలిక సదుపాయాలు కల్పించడానికి పాలకమండలి ఎన్నికలు నిర్వహించే విధంగా ఇరు పార్టీలు వ్యవహరించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్,నలినీ కిరణ్,అనిత ప్రభాకర్,శ్యాం కుమార్,లోకనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

### జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

### టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు

### నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా

### జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా





**మహేశ్వరం, జులై 09,(ప్రజా జ్యోతి )** జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షుడిగా తడక నర్సింహా అన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం న్యాయ పోరాటం చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సైదులు అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రఘుపతి కాంప్లెక్స్ లో టిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వ రం నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. లిటిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం నూతన కమిటీలిటిడబ్ల్యూజేఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడిగా తడక నర్సింహ,కార్యదర్శిగా కోర్వీ సురేందర్ ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా రాందాస్, మిద్దింటి ప్రభాకర్,మీసాల శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులుగా పార్లకుర్ల వెంకటేష్,మారమోనీ ప్రశాంత్, కోశాధికారిగా రాజు, ప్రచార కార్యదర్శిగా రాజేశ్వరిని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ రిపోర్టర్లు గణేష్ ,సురేష్, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు శ్రీరాములు ,శేఖర్, ఆంజనేయులు,చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు తడక నర్సింహా మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో పలు ప్రాంతాలలో అంతరాయం

**తిరుమలగిరి జూలై 9 (ప్రజాజ్యోతి)** బోయినపల్లి డివిజన్ పరిధి లోని 11కెవి ఫీడర్లలో చెట్లకొమ్మల కత్తిరింపు,ఫీడర్ల నిర్వహణ పని,11కెవి ఫీడర్లు,డిటిఆర్ లు,ఎబి స్విచ్ అండ్ లైన్,ఎబి స్విచ్ మరమ్మతులు,మిడిల్ ఫేజ్ రైజర్ ఎరెక్షన్ సిబిడి,ఎల్ సి లకై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం నిర్దేశించిన సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు బోయినపల్లి ఎడిఈ జి శ్రీకాంత్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం10గంటల నుండి మధ్యాహ్నం1వరకు బోయిన్‌పల్లి పరిధిలోని కలింగా ఎంక్లేవ్,లెజెండ్ రెసిడెన్సి,ఎహెచ్ కె ప్యాకింగ్,ఆర్ఆర్ టౌన్ షిప్,నాగిరెడ్డి కాలనీ,వల్లభ్ నగర్,పోచమ్మ టెంపుల్,మల్లికార్జున కాలనీ,పివి ఎన్ క్లేవ్,శ్రీ సత్య రెసిడెన్సి,వెంకటేశ్వర నివాస్,లక్ష్మీ నగర్ కాలనీ,మిస్సెస్ హెూం ఈక్విటీస్ తదితర కాలనీలలో,మధ్యాహ్నం 2.30నుండి సాయంత్రం 5.30వరకు చిన్న తొకట్ట పరిధిలోని పార్క్ వ్యూ ఎన్ క్లేవ్,గ్రీన్ వ్యూ ఎన్‌క్లేవ్,ఫరీద్ నగర్,అబ్రార్ నగర్,మనో వికాస్ నగర్,రిలయన్స్ విల్లా మార్ట్,రాయల్ ఎన్‌క్లేవ్,ఎస్ బి ఐ కాలనీ,ఆరావళి ఎన్‌క్లేవ్ లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు స్థానిక ప్రజలు సహకరించాలని డిఈ కోరారు.

## ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**కందుకూరు మండల కేంద్రంలో విద్యార్థులతో భారీ ర్యాలీ**

**మహేశ్వరం కండ కార్యవాహ జటావత్ లక్ష్మణ్**

**కందుకూర్ జాయింట్ సెక్రటరీ అమరేందర్**





**మహేశ్వరం, జులై 09,(ప్రజా జ్యోతి )** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో కందుకూరులో ఏబీవీపీ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. కందుకూర్ నగర కార్యదర్శి భాను ప్రసాద్ ఏబీవీ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసిన మహేశ్వరం కండ కార్యవాహ జటావత్ లక్ష్మణ్ మాట్లాడుతూ 1949 జులై 9న ఏబీవీ ప్రారంభ మైందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు అంచలంచలు ఎదుగుతూ అతిపెద్ద విద్యార్థి సంస్థ ఎదిగి విద్యార్థులు దేశీయత భావాన్ని బోధిస్తూ భారత్ మాతాకీ జైలు దేశభక్తి ని ముందుకు తీసుకెళ్లడంలో ముందు వరుసలో ఉంది విద్యారంగ సమస్యల పైన నిరంతర పోరాటం చేస్తూ విద్యాభివృద్ధికి పాటుపడుతుందని అన్నారు విద్యార్థులలో సేవా భావాన్ని పెంపొదించడానికి స్టూడెంట్స్ సేవా విద్యార్థుల అభివృద్ధికి స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ విద్యార్థులు కలను బయటకు తీసుకురావడానికి రాజకీయ కళామంచ్ ఇలా వివిధ అవయవాలను ఏర్పాటు చేసుకొని దిగ్విజయంగా విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వీరా పట్నం జిల్లా హాస్టల్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్ కందుకూర్ జాయింట్ సెక్రటరీ అమరేందర్ కార్యకర్తలు వినయ్ కిరణ్ ఏబీవీ పూర్వ కార్యకర్తలు నిమ్మ అంజిరెడ్డి ఢిల్లీ అనిల్ తిక్కల మణికుమార్ అలాగే వివిధ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, జులై 09,(ప్రజా జ్యోతి)** గచ్చిబౌలి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికై ఉమ్మడి రంగరెడ్డి జిల్లా ఇంఛార్జి గా నియమితులైన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి నిఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని యువతులలో

# ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ కేసులు

**ఆంధ్రప్రదేశ్‌లోని యువతులలో ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ వ్యాప్తిపై హెచ్చరికలు**

**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న యువతుల సంఖ్య ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ తో బాధపడుతున్నారు, ఈ పరిస్థితి ఆకస్మికంగా,అనియంత్రితంగా మూత్ర విసర్జన చేయాలనే కోరికలతో గుర్తించబడింది, ఇది తరచుగా కోరిక ఆపుకొనలేని స్థితికి దారితీస్తుంది. ఇటీవలి డేటా ప్రకారం, మూత్ర ఆపుకొనలేని సమస్యతో బాధపడుతున్న మహిళల్లో 33% మంది ఓఏబి సంబంధిత లక్షణాలను ఎదుర్కొంటున్నారు, 15% మంది వారి సామాజిక మరియు భావోద్వేగ శ్రేయస్సుకు భంగం కలిగించే తీవ్రమైన కేసులతో బాధపడుతున్నారు.ఈ ధోరణి ముఖ్యంగా 21 నుండి 30 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో ఆందోళన కలిగిస్తుంది,ఇక్కడ గత అధ్యయనాలు ఇప్పటికే 20.14% ఒత్తిడి మూత్ర ఆపుకొనలేని ప్రాబల్యాన్ని నమోదుచేశాయి.ఆంధ్రప్రదేశ్ జనాభా పట్టణీకరణ కొనసాగుతుండటం మరియు జీవన శైలి విధానాలు మారుతున్నందున,ఈ భారాన్ని పరిష్కరించడానికి ముందస్తు రోగ నిర్ధారణ, లక్ష్య జోక్యం మరియు ప్రత్యేక సంరక్షణ మౌలిక సదు పాయాల అత్యవసర అవసరాన్ని నిపుణులు దృష్టికి తీసుకువస్తున్నారు.కాకినాడకు చెందిన ఎం సి హెచ్ యూరాలజిస్ట్ డాక్టర్ ఎ. హర్ష వర్ధన్, యువతలో మూత్రాశయ ఆరోగ్యం గురించి నిశ్శబ్దా న్ని ఛేదించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.మూత్ర సమస్యలు వృద్ధులను మాత్రమే ప్రభావితం చేస్తాయనే సాధారణ అపోహ ఉంది, కానీ మనం ఎక్కువగా యువత, ఆరోగ్యవంతులైన మహిళలు ఓవర్‌యాక్టివ్ బ్లాడర్‌తో పోరాడుతున్నట్లు చూస్తున్నాము. వారిలో చాలామంది లక్షణా లను మౌనంగా భరిస్తున్నారు, ఇది తాత్కాలిక సమస్య అని లేదా వైద్యుడితో కూడా చర్చించడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటు ందని నమ్ము తారు. వారు గ్రహించని విషయం ఏమిటంటే ఓఏబి అనేది సమర్థవ ంతమైన చికిత్సా ఎంపికలతో కూడిన వైద్య పరిస్థితి.ప్రారంభ రోగ నిర్ధారణ చాలా ముఖ్యమైనది ,ఎందు కంటే ఇది లక్షణాలు తీవ్రతరం కాకుండా నిరోధించగలదు మరియు తరచుగా దీర్ఘకాలిక మూత్రాశయ సమస్యలతో పాటు వచ్చే మానసిక బాధను తగ్గిస్తుంది. మహిళలు సహాయం కోరుతూ సుఖంగా ఉండే సంస్కృతిని,ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలు సానుభూతి,నైపుణ్యంతో స్పందించడానికి సిద్ధంగా ఉండే సంస్కృతిని మనం పెంపొందించుకోవాలి.యువతులలో మూత్ర ఆపుకొనలేని పరిస్థితిపై అవగాహన పెరుగుతున్న కొద్దీ, క్లినికల్ అవగాహన పెరుగుతున్న కొద్దీ, గణాంకాలు పరిష్కారాలను అధిగమించే ముందు, ఆంధ్రప్రదేశ్ అతి చురుకైన మూత్రాశయం యొక్క నిశ్శబ్దమైన కానీ ముఖ్యమైన సమస్యకు ప్రాధాన్యత ఇవ్వాలి.




# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దు కై సంఘటితంగా గళం విప్పిన కార్మికలోకం

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**




**బాలానగర్, జులై 09 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోనీ నర్సాపూర్ ఎక్స్ రోడ్ నుండి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీకి సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ టిఫిసిసి లేబర్ సెల్, ఐ ఎన్ టీ యు స్నిందాడి సుదర్శన్ రెడ్డి లు, సబ్బని భాస్కర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నుండి కార్మికుల పొట్ట కొడుతూ కార్పొరేట్ గద్దలకు పెడుతున్నారు అని, దాంట్లో భాగంగా నే కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారని అన్నారు. కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తుంది. కార్మికులకు సేవంత్ పే కమిషన్ ప్రకారం రూ.27,650 కనీసం ఇవ్వాలని చెపుతుంటే, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ కనీస వేతనాల కమిటీ ల ఆధ్వర్యంలో దేశ ప్రధాని కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ 178లు ఉండాలని, అంటే నెలకు రూ4,658లు ఉండాలని చట్టం చెసారు. ఇది కార్మికుల మీదా కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న ప్రేమ అని ఆవేదన వ్యక్తం చెసారు. దేశం లో నిత్యావసర ధరలు బగ్గు మంటున్నాయి ధరలకు తగ్గట్లు గా దేశం లోని ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ 26,000లు ఇవ్వాలని సమ్మె సందర్భంగా డిమాండ్ చెసారు. స్కిం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తుంచాలని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని లేని పక్షం లో బీజేపీ ప్రభుత్వం ప్రజలు, కార్మికులు, వ్యవసాయ కూలీ లు తగిన బుద్ధి చెప్పే వరకు ఊరుకోరు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సీఐటీయూ నుండి అనిత, సబియా, వి. వెంకట్ నర్సయ్య, మల్లేష్, యాదవరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ, అధ్యక్షులు రాలు సుగుణ,డివై ఎస్ ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, కర్కల ఉపేందర్ రెడ్డి, కాస నర్సింహా యాదవ్, కావలి గోపాల్, మండల సంపత్ కుమార్, సాయిపేట మల్లేష్, గోకర్ల లక్ష్మి నారాయణ, మోహన్ రావు,రమణ, నాగరాజు, లక్ష్మి, వనిత, స్వాతి, మౌనిక, వినోద, లక్ష్మి భాయ్, విజయ లక్ష్మి, సుమలత, భాషమ్మ, తదితరులు పాల్గొన్నారు..

# సమాజ సేవలో పాత్రికేయుల పాత్ర అమోఘం

### జిల్లా టీయుడబ్ల్యూజె అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజు గౌడ్

**శామీర్ పేట్, జూలై 09,(ప్రజాజ్యోతి)** పాత్రికేయులు ఐక్యమత్యంతో ముందుకు వెళ్లి సమాజ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలనీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీ యు డబ్ల్యూ జె అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజు గౌడ్ అన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడు క్యాతం రవి ఆధ్వర్యంలో బుధవారం శామీర్ పేట్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయుటలో పాత్రికేయుల పాత్ర మరువురానిదని వారు కొనియాడారు. సమాజ మార్పుకు పాత్రికేయుల గొప్ప పాత్ర వహిస్తూ, ఎనలేని సేవలు చేయడం మరువు రానివని తెలిపారు. పాత్రికేయుల సలహాలు, సూచనలతోనే అభివృద్ధి చెందుతుందని, ప్రజలకు న్యాయం



చేయాలన్న, చట్టపరంగా చేయాలన్న పాత్రికేయులే ముఖ్యపాత్ర వహిస్తున్నారని శామీర్ పేట్ ఎస్ హెచ్ ఓ శ్రీనాథ్ తెలిపారు. ప్రస్తుతమున్న కమిటీ భవిష్యత్తులో మరింత అభివృద్ధి బాటలో నడిపేందుకు పాత్రికేయుల కృషి ఎంతో అవసరమని వారు తెలిపారు. ప్రెస్ క్లబ్ కు కమిటీ మెంబర్లు కూడా పూర్తి దశలోసహకరించినప్పుడే ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవి అన్నారు. కార్యాలయానికి 20కుర్చీలు దాత గా వ్యవహరించిన క్యాతం మధు కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా టీయుడబ్ల్యూజె ప్రధాన



కార్యదర్శి వెంకటరామిరెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,జీనోమ్ వ్యాలీ ఎస్ హెచ్ ఓ వెంకటరెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ రామిడి మధుకర్ రెడ్డి, జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిలి జైపాల్ రెడ్డి, మండలం టిఆర్ఎస్ అధ్యక్షులు సరసం మోహన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్ శామీర్పేట డిఐ రాజు, ఇంటలిజెన్స్ రవీందర్, సబ్ ఇన్స్పెక్టర్ లు,ఏఎం సి డైరెక్టర్ శ్వేత, కాంగ్రెస్ నేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దయ్యేంత వరకు పోరాటం కొనసాగిస్తాం

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్

### సిఐటియు మండల కన్వీనర్ శేఖర్





**మహేశ్వరం, జులై 09, (ప్రజా జ్యోతి )** 11 కార్మిక సంఘాల ఐక్య పిలుపుమేరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మహేశ్వరం మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బైకు, ఆటో ర్యాలీలు అమీర్పేట్ గ్రామం నుండి మహేశ్వరం మండల కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సమ్మెను విజయవంతం చేయడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్,సిఐటియు మండల కన్వీనర్ శేఖర్ అన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్, సిఐటియు మండల కన్వీనర్ శేఖర్ లు హాజరై మాట్లాడుతూ ఈ సమ్మె యొక్క ముఖ్య ఉద్దేశం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రతి కార్మికుడికి కనీస వేతనం నెలకు 26 వేలు వేతనం ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయకూడదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో ఈ సమ్మె తలపెట్టడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్లుగా మార్చిన కేంద్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని లేనియెడల మరో ఉద్యమానికి కార్మికులను సన్నద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అలాగే ఎనిమిది గంటల పని విధానాలను కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను 282 ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన ఉండాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఈ లేబర్ కాలనీ తీసుకురావడం చాలా అన్యాయం అన్నారు. ఈ కోడ్లు అమలు అయితే యూనియన్లు పెట్టుకునే అవకాశం ఉండదు అలాగే కార్మికులను కట్టు బానిసలుగా మార్చి శ్రమ దోపిడి ద్వారా బడా పెట్టుబడిదారులకు సంపదను అప్పగించే ప్రయత్నం చేస్తుందని దేశంలో రోజురోజుకు ఆకలి నిరుద్యోగం పెరిగిపోతుందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు, స్కీం వర్కర్లు, గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### బి దత్తు నాయక్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు

### కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

**మహేశ్వరం, జులై 09, (ప్రజా జ్యోతి )** అఖిల భారత సార్వత్రిక సమ్మె ను ఏఐటీయూసీ, ఐ ఎన్ టి యు సి, ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవం కేంద్రం, మహేశ్వరం ఎలక్ట్రానిక్స్ పార్క్, ఐడియల్ మంకల్, ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ, హార్డ్వే పార్క్, ,లలో ప్రదర్శన, సభలు, బైక్ ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈ సమ్మెను ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు నాయక్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పైన రైతుల పైన దాడి చేయడం మొదలు పెట్టాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తూ వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లుగా చేసి






కార్మిక వర్గానికి తీరని అన్యాయాన్ని చేశాడని 44 రకాల చట్టాలను పునరుద్ధరించాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా ప్రైవేటు కార్పోరేట్లకు అప్పచెప్పుతున్నాడని తెలిపారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజు రోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతుంటే దానికి భిన్నంగా భారతదేశంలో గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోతుందని పేదరికం పెరిగిపోతుందని రైతుల ఆకలి చావులు ఆగటం లేదని మరి దేశం ఎలా వెలిగిపోతుందో మోడీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఐఎన్టియుసి నియోజకవర్గ అధ్యక్షులు నడికుడి శివ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గ ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేసిన కార్మికులకు కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు ఇవ్వాలని , స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళా కార్మికులకు భద్రత కల్పించాలని రాత్రిపూట మహిళలకు విధులను చేయించకూడదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అదేవిధంగా స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని భవన నిర్మాణ రంగ కార్పొరేషన్ను పునరుద్ధరించాలని కనీస వేతనాల చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కార్మికులకు ఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు, ఐఎన్టియుసి నాయకులు శివ, ఏఐటియుసి నాయకులు ఎన్ యాదగిరి, పి దేవేంద్ర, బ్రహ్మాచారి, చంద్రశేఖర్,

బిక్షపతి, తేజ, రామకృష్ణ, వెంకటేష్, నరసింహ యాదయ్య మోహన్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# దళితుల భూమిపై దౌర్జన్యం, ఆక్రమణ వెంటనే ఆపాలి

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి**

**యెన్కెపల్లి దళితుల భూమిపై దౌర్జన్యం, ఆక్రమణ వెంటనే ఆపాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి డిమాండ్ చేశారు**



**మొయినాబాద్ జూలై 9 ( ప్రజా జ్యోతి )** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డ్ సర్వే నంబర్ 180లో గల 99.14 గుంటలో భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం దళితుల సాగు చేస్తున్న భూములు ప్రభుత్వం తీసుకోవడం బాధ్యత కాదని పేర్కొన్నారు. యెన్కెపల్లి రైతుల పక్షాన సిపిఐ అండగా ఉంటుందని, అవసరమైతే సిపిఐ రైతు సంఘాల వారి తరపున పోరాటాలు చేస్తామని తెలిపారు. సిపిఐ శాసన సభాపక్షా నాయకుడు సాంబ శివరావు, జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుస్తామని చెప్పారు. ప్రభుత్వం మొండి పట్టుదల పోకుండా మండలంలోని వేరే స్థలాన్ గోశాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, బికేఎంయూ జిల్లా అధ్యక్షుడు అంజయ్య, శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్, రైతులు మోహన్ రెడ్డి, శ్యామ్ యాదగిరి, బోనాల ప్రభాకర్, నరేందర్,యెన్కెపల్లి పోరాట నాయకులు రాకేష్, యాదయ్య, లక్ష్మమ్మ, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకానికి రైతులు ముందుకు రావాలి

**మండల వ్యవసాయ అధికారి రవినాథ్**

**మొక్కలు కోసం రైతులు టిఏ లను సంప్రదించాలి**

**యాచారం, జులై 09 (ప్రజాజ్యోతి):** విరివిగా మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు రైతులు ముందుకు రావాలని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ బుధవారం తెలిపారు. వనమోత్సవం కార్యక్రమంలో బాగంగా పనికి ఆహారం పథకం ద్వారా రైతుల తమ పొలాల్లో మొక్కలు నాటుకునేందుకు మొక్కల కోసం టెక్నికల్ అసిస్టెంట్లను సంప్రదించాలని రవినాథ్ తెలిపారు.

జాబ్ కార్డు కలిగి ఉన్న వారందరికీ మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలు తీయిస్తారని చెప్పారు. జాబ్ కార్డు లేని వారందరికీ ఉచితంగా మొక్కలు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొక్కల కోసమై టెక్నికల్ అసిస్టెంట్లను సంప్రదించాలని కోరారు. కుర్మిద్ద, గడ్డమల్లయ్యాగూడ, తమలోనిగూడ, తక్కలపల్లి, నందివనపర్తి, నజ్దిక్ సింగారం రైతులు టీఏ మాణిక్యంను (9281487182), మంతంగౌడ్, నల్లవెళ్ళి, మొండిగౌరెల్లి, యాచారం రైతులు టిఏ రాజును (9281487179), మేడిపల్లి, తాటిపర్తి, నానక్ నగర్, ధర్మన్నగూడ, తులేకుర్ద్, తక్కలపల్లితండా రైతులు టిఏ లక్ష్మణ్ ను (9281487049), గునగల్, అయ్యవారిగూడ, మాల్, మల్కీజుగూడ, చింత పట్ల, కొత్త పల్లి రైతులు టిఏ కృష్ణమూర్తిని (9281487178) సంప్రదించాలని సూచించారు. రైతులంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే కంటోన్మెంట్‌కు

# నిధులు మంజూరు




**తిరుమలగిరి జూలై 9 (ప్రజాజ్యోతి)** ఆరోగ్య సమాజంతోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. నియోజకవర్గంలోని 52మంది లబ్ధిదారులకు క్యాంప్ కార్యాలయంలో బుధవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేదవారికి వైద్యం భారం కాకుండా చూసేందుకు,వారికి కార్పోరేట్ స్థాయి వైద్యం లభించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని అన్నారు .ముఖ్యమంత్రి సహాయనిధి కింద అందిస్తున్న సిఎంఆర్ఎఫ్,ఎల్ఓసి లను అత్యంత వేగంగా లబ్దిదారులకు అందిస్తున్నామని అన్నారు.అలాగే ఆరోగ్యశ్రీ పథకం కూడా విజయవంతంగా అమలవుతుందని అన్నారు.ప్రభుత్వ మల్టిస్పెషాలిటి ఆసుపత్రుల నిర్మాణం కూడా వేగంగా జరుగుతుందని అన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే కేంద్రం నుండి నిధులు.**

రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్ ఏరియాలోఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం తీసుకున్న భూములకు కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన 303కోట్లను కంటోన్మెంట్ బోర్డుకు వచ్చేలా చేసినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,స్థానిక ఎంపి ఈటెల రాజేందర్ లు పోటాపోటిగా తామే నిధులు తెచ్చామనే విధంగా ప్రెస్ మీట్ లు పెట్టడం సిగ్గుచేటు అన్నారు.సొమ్ము రాష్ట్ర ప్రభుత్వానిది,సోకు కేంద్ర ప్రభుత్వానిదిలా ఉందన్నారు.గత నవంబర్ లోనే రాష్ట్ర ప్రభుత్వం జీఓ ద్వారా నిధులను కంటోన్మెంట్ బోర్డుకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించి నిధులు బోర్డుకు వచ్చే విధంగా కృషి చేసిందని, నిధుల లేమితో కునారిల్లుతున్న కంటోన్మెంట్ బోర్డుకు 303 కోట్లు రావడంతో కంటోన్మెంట్ బోర్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సిసి రోడ్లు,విద్యుత్తు తదితర మౌలిక వసతులకు నిధులు సమకూరినట్లు అయిందన్నారు.ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం వల్లనే కంటోన్మెంట్ కు



303కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు.ఇప్పటికైనా బిజెపి మంత్రులు,ఎంపి లు వారి రాజకీయాలు పక్కనపెట్టి బోర్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంత ఫండ్ తీసుకువస్తారో కంటోన్మెంట్ ప్రజలకు తెలియజేయాలని సూచించారు.కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసి లో విలీనం చేస్తారా లేక ఎన్నికలను నిర్వహించి ప్రజాస్వామ్యాన్ని కాపాడతారా అనే విషయాన్ని బిజెపి ఎంపి లు,మంత్రులు,కంటోన్మెంట్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.ఎంపి గా గెలిచి13నెలలు కావస్తున్నా ఇంతవరకు 13రూపాయలు తేలేని ఈటెల రాజేందర్ కంటోన్మెంట్ ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రభుత్వం దగ్గర భూమి ఉంటే ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుందని,అదేవిదంగా ఎలివేటెడ్ కారిడార్ వల్ల ప్రైవేట్ ఆస్తులు కోల్పోతున్న వ్యక్తులకు కూడా ఎటువంటి నష్టం జరగకుండా వారికి అన్ని విధాలా న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం సహాయం అందిస్తుందని,ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో ఉత్తర తెలంగాణ అభివృద్ధితో పాటు కంటోన్మెంట్ నియోజకవర్గ స్వరూపమే మారిపోతుందని సంతోషం వ్యక్తం చేశారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

**ఐసిఇయు సీబీ-3 యూనిట్ అధ్యక్షురాలు కె.సరిత, కార్యదర్శి పి.ఎన్.దుర్గాప్రసాద్**




**హైదరాబాద్, జూలై 09 (ప్రజా జ్యోతి) :** కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం అఖిల భారత జాతీయ సార్వత్రిక ఒకరోజు సమ్మెకు భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్.ఐ.సి) ఉద్యోగులు సంపూర్ణ మద్దతుగా నిలిచారు. ఇందులో భాగంగా నాంపల్లి లోని ఎస్ఐసీ సిటీ బ్రాంచ్-3 కార్యాలయంలో ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్(ఐ.సి.ఇ.యు) సీబీ-3 యూనిట్ ఆధ్వర్యంలో ఉద్యోగులు విధులు బహిష్కరించి సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ.సి.ఇ.యు సీబీ- 3 యూనిట్ అధ్యక్షురాలు కె.సరిత, కార్యదర్శి పి.ఎన్.దుర్గాప్రసాద్ ల నేతృత్వంలో ఉద్యోగులు, యూనియన్ సభ్యులు కలిసి కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వరంగ ఇన్స్యూరెన్స్ కంపెనీలను, బ్యాంకులను బలోపేతం చేయాలని, ఇన్స్యూరెన్స్ వ్యాపారంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను నిరోధించాలని డిమాండ్ చేశారు. ఇన్స్యూరెన్స్ రంగంలో పర్మినెంట్ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిఇయు సీబీ-3 ఉపాధ్యక్షులు ఆర్.కరుణాకర్, కోశాధికారి ఎమ్ బాలరంగయ్య, సంయుక్తకార్యదర్శి కె.అంజయ్య, ఈసీ సభ్యులు బషీరుద్దీన్ ఖాన్, ఉమెన్స్ సబ్ కమిటీ సభ్యురాలు ఆర్.కవిత, చుక్కమ్మ, ఎలిసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## 2026 ఆర్థిక సంవత్సరం

# తొలి త్రైమాసికంలో సోనాలికా అత్యధికం

### 43,603 ట్రాక్టర్ల అమ్మకాలతో ఊపును పెంచుకుంది




**శేరిలింగంపల్లి, జూలై 09 (ప్రజాజ్యోతి):** భారతదేశంలో నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ అయిన సోనాలికా ట్రాక్టర్స్, రైతులు మెరుగైన ఉత్పాదకత మరియు శ్రేయస్సును సాధించడానికి అనుకూలీకరించిన దాని హెవీ డ్యూటీ ట్రాక్టర్లతో కొత్త ప్రమాణాలను సృష్టించడానికి ప్రసిద్ధి చెందింది. ఈ విధానం ఏప్రిల్-జూన్ 2025 మధ్య కాలంలో 43,603 ట్రాక్టర్ల అమ్మకాలతో కంపెనీ %ఖీ%26లో కొత్త రికార్డు బద్దలు కొట్టే పనితీరును నమోదు చేయడానికి వీలు కల్పించింది. ఈ గణనీయమైన పురోగతి ప్రతి రైతుకు 'దమ్ ఆగే బధ్నే కా' అనే బ్రాండ్ వాగ్దానానికి మరియు 20-120 హెచ్ పి ట్రాక్టర్ విభాగంలో దాని అత్యాధునిక ఇంజనీరింగ్ సామర్థ్యాలకు నిదర్శనం.గత సంవత్సరం అంచనాలతో పోలిస్తే దేశవ్యాప్తంగా రుతుపవనాలు ఖరీఫ్ విత్తనాల సీజన్‌లో గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. ప్రతి రైతు పంట,నేల అవసరాలకు అనుగుణంగా తన అవసరానికి తగిన ఉత్పత్తిని పొందేలా సోనాలికా నిర్ధారిస్తుంది.ఈ కంపెనీ 400o అత్యంత నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ నిపుణులను కలిగి ఉంది, వారు ప్రతి రైతు అభిప్రాయాన్ని ఉపయోగించి అత్యంత అధునాతన సాంకేతికతతో నడిచే ట్రాక్టర్‌లను అభివృద్ధి చేస్తారు. ప్రతి హెవీ డ్యూటీ సోనాలికా ట్రాక్టర్ అత్యాధునిక రోబోటిక్ ఆటోమేషన్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యున్నత నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయబడింది. పంజాబ్‌లోని హెషియార్‌పూర్‌లోని ప్రపంచంలోని నంబర్ 1 పూర్తిగా ఇంటిగ్రేటెడ్ ట్రాక్టర్ తయారీ ప్లాంట్‌లో కంపెనీ ప్రతి 2 నిమిషాలకు ఒక కొత్త ట్రాక్టర్‌ను విడుదల చేస్తుంది.రికార్డు ఖరీఫ్ విత్తనాలు మరియు ఆశావాద పంట అంచనాలతో, రైతులు ముందుకు సాగడానికి మెరుగైన ఆదాయ ప్రవాహం ఉండాలి.ప్రతి రైతు జీవితంలో శాశ్వత మరియు సానుకూల మార్పులను తీసుకువచ్చే ఆవిష్కరణ,సాంకేతికతతో మా రైతు-ముందు నమ్మకానికి మద్దతు ఇవ్వడానికి మేము మా ప్రధాన విలువలు మరియు వృద్ధి మనస్తత్వాన్ని ఉపయోగించుకుంటూనే ఉంటాము.

## కల్తీ కల్లు తాగడం వల్ల అస్వస్థతతో చికిత్స పొందుతున్న సత్యనారాయణను పరామర్శించిన జనసేన నాయకులు ప్రేమ కుమార్





**కూకట్ పల్లి, జులై 09 (ప్రజా జ్యోతి) :** రాందేవ్ రావు హాస్పిటల్ లో కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స పొందుతున్న సత్యనారాయణను జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పరామర్శించి, ఆస్పటల్ సీఈఓ యోబు ని కలిసి పరిస్థితులను తెలుసుకున్నారు. 12 మంది కల్తీ కల్లు తాగి తీవ్ర అస్వస్థతతొ తమ హాస్పిటల్ కి వచ్చారని వారిలో 11 మందిని నిమ్స్ హాస్పిటల్ కి తరలించామని ఒకరికి వైద్యం చేస్తున్నామని వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు యోబు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కూకట్‌పల్లి, శేర్లింగంపల్లి నియోజకవర్గంలో కల్తీకల్లు, గంజాయి యొక్క ప్రభావం పేద ప్రజల పై, యువతపై అధికంగా ఉందని ఆప్కారి వ్యవస్థ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అక్రమంగా కల్తీ కల్లు, మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారికి ఎటువంటి రాజకీయ అండ ఉన్నా వారి పై కఠిన చర్య తీసుకోవాలని తల్లిదండ్రులు కూడా వారి పిల్లలపై నిఘా ఉంచుకోవాలని కోరారు. కల్తీ కల్లు అమ్మిన వారిని పోలీసు అధికారులు వెంటనే అరెస్టు చెయ్యాలని అట్టి కల్లు దుకాణాలను వెంటనే సీజ్ చేయాలని ఎటువంటి రాజకీయ వత్తిడిలతో దోషులను వదిలేస్తే జనసేన పార్టీ ఉపేక్షించదని అన్నారు.

ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్ పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ మహిళా అధికారిపై దాడి పిరికిపంద చర్య



**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 9 (ప్రజా జ్యోతి)** భద్రాచలం దేవాదాయ శాఖలో కార్యనిర్వహణ అధికారిగా పనిచేస్తున్న లాలుకోట రమాదేవి పై దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు ఆందోజు శ్రీనివాస చారి. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ పర్వతం శ్రీనివాస చారి, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగోజు రామాచారి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ముద్దుబిడ్డ, భద్రాచలం దేవాదాయ శాఖలో కార్యనిర్వాహణాధికారిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న లాలుకోట రమాదేవి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ భూములు అల్లూరి జిల్లాలోని పురుషోత్తమ పట్నంలో కొందరు భూకబ్జాదారులు తమ సొంతం చేసుకునేందుకు కుట్రలకు పాల్పడుతున్నారంటూ అందిన సమాచారంతో ఆలయ భూములను పరిరక్షించాలని ఉద్దేశంతో వాటిని పరిశీలించేందుకు అక్కడకు వెళ్లిన ఆమెను ఒక మహిళ అధికారిని అని కూడా చూడకుండా కొందరు భూకబ్జాదారులు ఆమెపై భౌతిక దాడులకు పాల్పడడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.తన కెరీర్ లో ఎలాంటి మచ్చ లేకుండా కడిగిన ముత్యంలా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న మహిళా అధికారిపై దాడికి పాల్పడిన భూకబ్జాదారుల పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విశ్వబ్రాహ్మణ మహిళపై దాడిని విశ్వబ్రాహ్మణ సమాజం మొత్తం తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దాడికి పాల్పడిన భూకబ్జాదారులను శిక్షించకపోతే తాము ఆందోళన చేపడతామని హెచ్చరించారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జాతికి చెందిన ఏ బిడ్డ పైన అయిన ఈగ వాలిన చూస్తూ ఊరుకోబోమని విశ్వబ్రాహ్మణుల సత్తా చాటి చెబుతామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కమిటీ సభ్యులు, మహిళా సమాఖ్య నాయకురాలు పాల్గొన్నారు.

# నేడు తాడ్ బంద్ ఆలయంలో హుండీ లెక్కింపు.

**తిరుమలగిరి జులై 9 (ప్రజాజ్యోతి)** సికింద్రాబాద్ తాడ్ బంద్ శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో నేడు ఆలయ హుండీ ఆదాయం లెక్కించనున్నట్లు ఆలయ కార్య నిర్వాహణాధికారి నరేందర్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం10గంటలకు సిసి కెమెరాలు,

పోలీసుల నిఘాలో దేవాదాయ శాఖ అధికా రులు సిబ్బంది,భక్తుల సమక్షంలో ఈ హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దేవాలయం పూర్తిస్థాయిలో ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలో ఉందని,భక్తులు తమ విరాళాలు అందించడానికి దేవాలయంలోని కార్యాలయంలో సంప్రదించి విరాళాలు అందజేసి రసీదు పొందాలని కోరారు.అంతేకాకుండా దేవాలయానికి సంబంధించిన వ్యక్తులమంటు కొంత మంది భక్తులను పక్కదారి పట్టిస్తు దేవాలయానికి వచ్చే నిధులను తమ జేబుల్లో నింపుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు తమకు పూర్తి సమాచారం ఉందని అన్నారు.

అలాంటి వారి వివరాలు తమ దృష్టికి వస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముఖ్యంగా భక్తులు రసీదులు పొందకుండా ఎవరికి తమ విరాళాలు అందజేయవద్దని,దాతలు ఎవరైనా ఉంటే ఆలయ కార్యాలయంలో సంప్రదించి రసీదులు పొందాలని ఆలయ ఈఓ తెలిపారు.

## కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి



కేశంపేట జూలై 9 (ప్రజా జ్యోతి) కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామ శివారులో మంగళవారం రాత్రి కుక్కలు గొర్రెల మందపై దాడి చేసి 25 గొర్రెలను గాయపరిచి చంపాయి ఎలిగంపల్లి కృష్ణయ్య అనే రైతు పొలంలో ఈ ఘటన జరిగింది సుమారు రెండు లక్షల రూపాయలా విలువ గల గొర్రెలను నష్టపోయినట్లు బాధితుడు పేర్కొన్నాడు తనకు సమీపంలో పౌల్ట్రీ ఫార్మ్ ఉండడం వలన పౌల్ట్రీ ఫార్మ్ యజమానులు చనిపోయిన కోళ్లను పూచిపెట్టడము లేదా కాల్చివేయడం చేయాలి పౌల్ట్రీ ఫామ్ యజమాన్యం నిబంధనలకు నీళ్లు వదిలి విచ్చలవిడిగా మరణించిన కోళ్లను బహిరంగ ప్రదేశాలలో వేయడంతో కుక్కలు మరణించిన కోళ్లను ఎత్తుకు వెళ్లి తింటున్నాయి అయితే కోళ్ల ఫారం 45 రోజుల తర్వాత ఫామ్ లో ఉండే కోళ్లను తొలగిస్తారు ఆ తర్వాత 15 నుండి 20 రోజులకు మరల కోడి పిల్లల పెంపకంపై శ్రద్ధ చూపుతారు కాబట్టి ఈ పది పదిహేను రోజులు మరణించిన కోళ్ళు దొరకపోవడంతో కుక్కలు గొర్రె ల మందలపై మనుషులపై మేకలపై దాడి చేస్తున్నాయని రైతులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయంపై వెంబడే పౌల్ట్రీ ఫార్మ్ యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నారు నష్టపోయిన రైతుని ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని ప్రజలు కోరుతున్నారు

# వలస పాలనను మించిన ఆర్థిక అసమానతలు




**జాయింట్ ఫోరం ఆఫ్ ఫైనాన్షియల్ సెక్టార్స్ యూనియన్ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య**

హైదరాబాద్, జూలై 09 (ప్రజా జ్యోతి : కేంద్రంలోని మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య పిలుపునిచ్చారు. కేంద్ర కార్మిక సంఘాలు, ఇండిపెండెంట్ ఫెడరేషన్లు దేశ వ్యాప్తంగా చేపట్టిన ఒక రోజు సమ్మెను పురస్కరించుకుని బుధవారం హైదరాబాద్ లోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్(ఐసీఈయూ) అధ్యక్షులు డి.గిరిధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో వలస పాలనను మించిన ఆర్థిక అసమానతలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్త సమ్మెకు కొద్ది రోజుల ముందే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలు పని గంటలను పెంచుతూ ఉత్తర్వులిచ్చాయని చెప్పారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోస్ మాట్లాడుతూ రైతుల ఉద్యమాన్ని స్ఫూర్తిగా తీసుకుని కార్మికులు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు, కార్మికుల పాత్ర లేకుండా కేవలం విదేశీ పెట్టుబడులతో దేశం అభివృద్ధి చెందదని తెలిపారు. ఎల్ఐసీ ప్రయివేటీకరణను అడ్డుకుంటూనే ఉంటామని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఎఐఐఇఎ) జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మిశ్రా తెలిపారు. ఏఐబీఇఏ నాయకులు బీ.ఎస్.రాంబాబు మాట్లాడుతూ కార్పొరేట్లకు తలొగ్గిన కేంద్రం కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్ లను తెస్తున్నదని విమర్శించారు. బ్యాంకు చేస్. ప్రభుత్వ బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులు దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా పలువురు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ఐసీ దక్షిణ మధ్య జోనల్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్, బ్యాంక్ ఆఫీసర్ల సంఘం ప్రధాన కార్యదర్శి ఫణి కుమార్, బెఫీ నాయకులు నాయకులు గంగాధర్, సతీష్ తదితరులు మాట్లాడారు. హరీశ్ బాబు, సతీష్(ఆర్ బీఐ), ఎం.శివశంకర్(జీఐసీ), కె.వేణుగోపాల్, జయరాజు(ఎల్ఐసీ పెన్షనర్స్ అసోసియేషన్) సంఘీభావం తెలిపారు. ఐసీఈయూ ప్రధాన కార్యదర్శి ఎల్.మద్దిలేటి, జోనల్ నాయకులు పి.సుజాత, తిరుపతయ్య, శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో ట్రేడ్ లైసెన్స్ లేని షాపులపై జిహెచ్ఎంసి అధికారులు కొరడా

**అత్తాపూర్ లో టిఫిన్ సెంటర్ ను సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు**

**హెూటలలో పరిశుభ్రతను పాటించాలి**

**పరిశుభ్రతలో అలసత్వం వహిస్తే లైసెన్స్ రద్దుచేసి, జరిమానా తప్పదు**

**ట్రేడ్ లైసెన్స్ లేకుండా షాపులు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్**

రాజేంద్రనగర్, జూలై 09 (ప్రజా జ్యోతి) ట్రేడ్ లైసెన్స్ లేకుండా షాపులు నడిపితే కఠిన చర్యలు తప్పవని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ హెచ్చరించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని షాపులపై జిహెచ్ఎంసి అధికారులు కొరడా ఝులిపించారు ట్రేడ్ లైసెన్స్ లేకుండా షాపులో నడుపుతున్నట్లు గుర్తించి అత్తాపూర్ లో అను టిఫిన్ సెంటర్ ఎలాంటి ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నట్లు తేలడంతో టిఫిన్ సెంటర్ ను సీజ్ చేసిన జిహెచ్ఎంసి అధికారులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిహెచ్ఎంసి చట్టప్రకారం ఏ ఒక్క వ్యాపారం కూడా ట్రేడ్ లైసెన్స్ లేకుండా నడపకూడదు అన్నారు. సర్కిల్ పరిధిలో లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న షాపుల నిర్వాహకులకు పలుమార్లు హెచ్చరించడం జరిగిందని అన్నారు. అత్తాపూర్ జంక్షన్ లో ఉన్న అను టిఫిన్ సెంటర్ యజమాని ట్రేడ్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తు దాని ముందు ఉన్న ఫుట్పాత్ పై కూడా వ్యాపారం చేస్తున్నారని గుర్తించి సీజ్ చేయడం జరిగిందన్నారు. ఫుట్ పాట్లపై కూడా వ్యాపారం చేస్తున్నడంతో రోడ్డుపై వచ్చి పోయే వాహనదారులకు కూడా తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. నిరంతరం బిల్ కలెక్టర్లు వ్యాపార సముదాయాలను ట్రేడ్ లైసెన్లను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలం కావడంతో హెూటలలో నిర్వాహకులు పరిశుభ్రతను పాటించా లన్నారు. ఆకస్మిక తనిఖీల్లో ఒకవేళ పరిశుభ్రత లేకుండా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లైసెన్స్ రద్దు చేసి భారీ జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ నిర్వాహకులు పరిశుభ్రతను పాటిస్తూ ముందు డస్ట్ బిన్ ను ఏర్పాటు చేసి చెత్తను డస్ట్ బిన్ లో వేసే విధంగా కృషి చేయాలి అన్నారు. చెత్తను మున్సిపల్ నుంచి వచ్చే ఆటోలోనే వేయాలి అన్నారు.

